నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,11 ఫిబ్రవరి 2025

ఆహ్లాదకరమైన ఉద్యానవనంగా బోటు క్లబ్బు పార్క్ - ఎమ్మెల్యే నానాజీ



కాకినాడరూరల్,మేజర్న్యూస్ : పార్కుసందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకుగాను బోటు క్లబ్ ఉద్యానవనాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గుడారిగుంటలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో బోటు క్లబ్ ఉద్యానవనంలో నగర వనాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరుతూ వాకర్స్ సంఘ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో అతిపెద్దదైన ఉద్యానవనం బోటు క్లబ్ పార్క్ అని, దీనిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నగర, పట్టణాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు నగరవనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టారని అన్నారు.పర్యావరణ పరిరక్షణతోబాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే ఈనగర వనాల లక్ష్యం అని అన్నారు. పార్కులో ఉన్న చెరువు మధ్యలో ఐలాండ్ మీద బుద్ధుని విగ్రహం పెట్టడానికి గతంలో ప్రయత్నం జరిగిందని, కానీ సాధ్యం కాలేదని అన్నారు. రానున్న బుద్ధ పౌర్ణమిని దృష్టిలో పెట్టుకుని బుద్ధుని విగ్రహం వద్ద లైట్లు వేయడానికి అధికారులతో సంప్రదిస్తానని నానాజీ తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, గల్లా సుబ్బారావు, రాజా, గోపి తదితరులు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

బాలికా గర్భాలు నిరోధంపై అవగాహన కల్పించాలి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం, మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని బాలికల గర్భాలు (టీనేజీ ప్రెగ్నెన్సీలు) నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాల్లో ఏజెన్సీ డీఈవో,ఐసిడిఎస్ సిడిపిఓ, అడిషనల్ డీఎంహెచ్ఓ, మండల విద్యా శాఖాధికారి, అంగన్వాడీ సూపర్వైజర్ పోలీస్ అధికారులతో టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలనపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రతీ గ్రామంలో టీనేజీ ప్రెగ్నెన్సీలపై అందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సెలవుల్లో బాలికలు ఇండ్లకు వెళ్ళినప్పుడు టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి బాలికల తల్లిదండ్రులకు, ఆయా గ్రామాలకు చెందిన బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అమ్మాయిలకు మహిళ టీచర్లు, అబ్బాయిలకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు లోపు బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి వారి జాబితా తయారుచేసి సమర్పించాలని, అదేవిధంగా స్కూల్లో జాయిన్ చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి క్వాలిటీ విద్య అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో బాల బాలికలకు విద్య పై దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ మండల స్థాయిలో, గ్రామస్థాయిలో టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అన్ని గ్రామాలలో ఐసీడీఎస్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పోలీసులు అందరూ కలిసి అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పరిధిలో 18 సంవత్సరాల లోపు బాలికలు ఎంతమంది ఉన్నది ముందుగా తెలుసుకోవాలన్నారు. ఎక్కడైనా టీనేజీ ప్రెగ్నెన్సీలు ఉంటే వెంటనే తెలియపరచాలని అన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీ వలన గర్భం దాల్చిన బాలికలు రానున్న రోజుల్లో ఆరోగ్యపరంగా చాలా ఇబ్బంది పడతారని, అదేవిధంగా చట్ట రిత్యా నేరమన్నారు.

రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఎక్కడైనా టీనేజీ ప్రెగ్నెన్సీలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏజెన్సీలో బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపించినా, అదేవిధంగా ప్రోత్సహించినా అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఆకతాయిలు అమ్మాయిలు ఇబ్బంది పెట్టినా ఫోక్సో చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఆయన అన్నారు. ఏజెన్సీలో టీనేజీ ప్రెగ్నెన్సీలపై అదేవిధంగా బాల్య వివాహాలపై అన్ని గ్రామాలలో ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు. అడిషనల్ డిఎంహెచ్ఓ జి.శిరీష,సిడిపివోలుసంధ్యారాణి,లక్ష్మి, దేవమణి, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ బాపన్న దొర,తాతఅబ్బాయిదొర, ముత్యాలరావు, వై.వెంకన్న, పి.శ్రీనివాసరావు, టి.సూరారెడ్డి, పోలీసు అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, పీటర్, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

కోడిపందాల శిభిరంపై కాకినాడ ఎఎస్పీ ఆధ్వర్యంలో దాడి

- 119 మంది అరెస్ట్
- రూ.9,87,000 నగదు, 112 పందెపు కోళ్లు, 5 కార్లు, 21 మోటార్ సైకిళ్ళు స్వాధీనం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాలతో, కాకినాడ ఎస్‌డిపివో ఎఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి కోడి పందాలు ఆడుతున్న వారిపై దాడి చేసి,119 మందిని అరెస్టు చేసి, రూ.9,87,000లు నగదు, 5కార్లు, 21 బైకులు స్వాధీనం చేసుకున్నారు.కోరింగ పోలీస్ స్టేషన్ పరిధిలో జి.వేమవరం గ్రామంలో పెంకె రాంబాబు అలియాస్ చొల్లంగి రాంబాబు మామిడి తోటల్లో కోడి పందాలు ఆడుతున్నవారిపై, కోరింగ ఎస్సై సత్యనారాయణ, స్టేషన్ సిబ్బంది మరియు కాకినాడ రూరల్ సిబ్బంది స్పెషల్ పార్టీతో దాడి చేసి, 119 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.9,87,000లు నగదు, 112 పందెపు కోళ్లు, 5 కార్లు, 21 బైకులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కోరింగ ఎస్సై సత్యనారాయణ, ముద్దాయిలు, కోళ్లు, నగదును ఛార్జి షీట్‌తో కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఎన్నారై వేగేశ్న రామకృష్ణంరాజు స్థాపించిన వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) అన్నారు. సోమవారం ఆత్రేయపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత బాలా త్రిపుర సుందరి రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ తరుపున రూ.50 వేలు ఆలయ ఈవో నరేంద్ర కుమార్ కు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ట్రస్ట్ తరుపున గ్రామ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని, మరిన్ని కార్యక్రమాలు చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రుద్రరాజు విజయలక్ష్మి, వేగేశ్న ప్రసాద్ రాజు, సత్యనారాయణ రాజు, ముదునూరి చంటి రాజు తదితరులు ఉన్నారు.

ముందస్తు సమాచారం లేకుండా.. త్రాగు నీటి ఇబ్బందులు కలిగించడం తగదు

– పౌర సంక్షేమ సంఘం

కాకినాడ,మేజర్న్యూస్ : సామర్లకోట మున్సిపాలిటీ ప్రాంతంలో పంపింగ్ పైపులైన్ల రిపేర్లు గురించి ముందస్తుగా తెలియజేయ కుండా 10 సాయంత్రం ప్రకటన ఇచ్చి 11నుండి సరఫరాలో అంతరాయం వుంటుందని తెలియజేయడం సముచితంగా లేదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది.

రెండు రోజులు ముందుగా రిపేర్లు గురించి ఇంజనీరింగ్ విభాగం ప్రకటించకుండా కొత్తగా వచ్చిన కమీషనర్‌కు అవఖ్యాతి కలిగించడం సముచితంగా లేదన్నారు. రానున్న వేసవిలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రణాళికా సమావేశం నిర్వహించాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మనం ఉండే పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం సాధించవచ్చని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, వైద్యాధికారి సౌమ్య ఎంఈఓ ప్రసాదరావులు అన్నారు.

సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్స్, కాలేజి అంగన్వాడి కేంద్రాలలోని 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ హై స్కూల్‌లో పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తినే ముందు మరియు తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలని, రక్తహీనత నివారణకు తప్పనిసరిగా ప్రతి ఆరు నెలలకు నులిపురుగు నివారణ మాత్రలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుద్దరాజు మురళి, సూపర్వైజర్లు, పారామెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం నామినేషన్‌కు భారీ కార్ల ర్యాలీ

– పెద్ద ఎత్తున తరలివెళ్ళిన ఎన్డీఏ కూటమి ప్రముఖులు

– ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికలు జరగనున్న తరుణంలో సోమవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ వేయుటకు రామచంద్రపురం నియోజవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పాల్గొనగా, ర్యాలీను కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై రాజగోపాల్ సెంటర్, మెయిన్ రోడ్, విఎస్ఎం కళాశాల మీదుగా ఏలూరు బయలుదేరి వెళ్ళారు. ఈ సంధర్భంగా వాసంశెట్టి సత్యం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖరంను అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని కోరుతూ మద్దతుగా భారీ కార్ల ర్యాలీ నిర్వహించామన్నారు. పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న పేరాబత్తుల రాజశేఖర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. విజ్ఞులైన పట్టభద్రులు రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని, దీనికి 7 నెలల ప్రభుత్వ పాలనే నిదర్శనమన్నారు. మొక్కవోని దీక్షతో, స్వర్ణాంధ్ర విజన్ 2047 దిశగా సాగుతున్న ఈమహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపి ఈఏపిసిఈటి-2025 కన్వీనర్‌గా డా.వి.వి.సుబ్బారావు బాధ్యతల స్వీకరణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్‌ఈ) నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసిఈటి)-2025కు కన్వీనర్‌గా నియమితులైన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. వి.వి.సుబ్బారావు సోమవారం ఉదయం ఏపి ఈఏపిసిఈటి ఛైర్మన్ మరియు ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ సమక్షంలో ఏపి ఈఏపిసిఈటి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఏపి ఈఏపిసిఈటి ఛైర్మన్ & ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్‌టియుకె కాకినాడ విశ్వవిద్యాలయం రాష్ట్రవిభజన తర్వాత ఇప్పటివరకు తొమ్మిదిసార్లు ప్రొ.సిహెచ్.సాయి బాబు, ప్రొ.వి.రవీంద్ర, ప్రొ.కె.వెంకటరెడ్డి లు కన్వీనర్లుగా వ్యవహరించి సమిష్టి కృషితో ఏపి ఈఏపిసిఈటి పరీక్షలను ఎటువంటి అవరోధాలు లేకుండా దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఏపి ఈఏపిసిఈటి పరీక్షలను ఎటువంటి అవరోధాలకు తావులేకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, త్వరలోనే పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్నారు. ఏపి ఈఏపిసిఈటి కన్వీనర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.వి.వి.సుబ్బారావుని నియమించడం జరిగిందని, త్వరలో కో-కన్వీనర్లు, కో-ఆర్డినేటర్లను నియమించడం జరుగుతుందన్నారు.ఏపి ఈఏపిసిఈటి కన్వీనర్‌గా నియమితులైన ప్రొ. వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఈఏపిసిఈటి కన్వీనర్లుగా వ్యవహరించిన ప్రొ.సిహెచ్.సాయిబాబు, ప్రొ.వి.రవీంద్ర, ప్రొ.కె.వెంకటరెడ్డిల మార్గదర్శకంలో ఈఏపిసిఈటి పరీక్షలను దిగ్విజయంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేసి యూనివర్శిటీకి మంచి పేరు తీసుకువస్తానన్నారు. తనను ఈఏపిసిఈటి కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర విద్య & ఐటి శాఖామాత్యులు నారా లోకేష్‌కి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.కె.మధుమూర్తి, యూనివర్శిటీ ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం ఏపి ఈఏపిసిఈటి కన్వీనర్‌గా నియమితులైన ప్రొ.వి.వి.సుబ్బారావును అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ. డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు ప్రొ.వి.రవీంద్ర, ప్రొ.సిహెచ్.సాయిబాబు, ప్రొ.బి.బాలకృష్ణ, ప్రొ.కె.రాము, ప్రొ. ఏఎం.ప్రసాద్, ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, మాజీ ఉపకులపతులు ప్రొ.ఎం.రామలింగరాజు, ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు, ప్రొ.కె.పద్మరాజు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు, విభాగాధిపతులు ప్రొ. కె.వెంకటరెడ్డి, ప్రొ. ఎన్.రామకృష్ణయ్య, డా.డి.లింగరాజు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ విజయవంతం

– ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివకోటి రాజు ఎన్నిక

కాకినాడ, మేజర్ న్యూస్ : భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ-ఆర్‌సిపిఐ ప్రథమ మహాసభ సంజయ్ నగర్ కాకినాడలో ముత్తాబత్తుల నాగమణి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నెరవేర్చడంలో జాప్యం చేస్తుందని, లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చామని చెప్తున్నా ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక అభివృద్ధి నేటికీ వెనుకంజలో ఉందని, ముఖ్యంగా కాకినాడ నగరంలో పోర్ట్ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడం, ఉన్న కార్మికులకు ఉద్యోగ భద్రత కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు. రానున్న రోజుల్లో భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక రైతు, మహిళా, విద్యార్థి మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాటాలు బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

అనంతరం ఉమ్మడి జిల్లా సమస్యలపై పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా ముక్తాబత్తుల నాగమణి, వి.మంగ, కె.వి.రెడ్డి, టి.శ్రీను, అత్తిలి బాల, ప్రేమ్ కుమార్ సూర్యనారాయణ మరియు బి.సూరిబాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివకోటి రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు.

ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పంతం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమంలో కూటమి మంత్రులు, శాసనసభ్యులు, మరియు ముఖ్య నాయకులతో కలిసి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రెండు లక్షలు విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం ఏలూరుకు చెందిన సత్తి పూర్ణచంద్రారెడ్డి, వారి కుటుంబ సభ్యులు రూ.2,01,000లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామి వారి చిత్రపటం అందించారు.

రక్తదాతలను ప్రోత్సహిద్దాం... మరొకరి ప్రాణాలు కాపాడుదాం

– కేసిబిఎస్ అధ్యక్షుడు కోసూరి పిలుపు

కాకినాడ,మేజర్న్యూస్: రక్తదాతలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ది.కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటి (కేసిబిఎస్) అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. కేసిబిఎస్ మాజీ అధ్యక్షులు దివంగత కోసూరి యదుసూర్య జయంతి సందర్భంగా స్థానిక సూర్యారావు పేటలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తొలుత కేసిబిఎస్ వ్యవస్థాపకులు కోసూరి కృష్ణారావు, కోసూరి ఎదుసూర్య విగ్రహాలకు పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటైన ఈ రక్తదాన శిబిరంలో సంస్థ ఉద్యోగులు, సభ్యులు, ఖాతాదారులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఒకరు చేసే రక్తదానం ప్రాణాపాయంలో ఉన్న మరొకరికి ప్రాణదానం వంటిదన్నారు. కేసిబిఎస్ ఉపాధ్యక్షులు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్థ రోజువారీ కార్యకలాపాలతోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందన్నారు.

ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కే సిబిఎస్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. మేనేజర్ చీమలకొండ గంగాధరం రక్తదానశిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. రక్తదానం చేసిన వారందరినీ సంస్థ పాలకవర్గ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కేసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివబాలయోగి, కేసిబిఎస్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫ్రీ ఫైనల్ పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేసిన యంఈఓ

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలను యంఈఓ లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అంత మంచి జరిగి ఉన్నత శ్రేణులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజకీయ కుట్ర

– మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ రాజకీయ కుట్ర మాత్రమేనని, అధికార పార్టీలు వెనక్కు తగ్గకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని రాక్స్ (కుట్రపూరిత ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక గర్జన), మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్.రత్నాకర్ పేర్కొన్నారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అధికార పార్టీలు వెనక్కి తగ్గకపోతే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న వైఖరి సక్రమంగా లేదని విమర్శించారు. కాకినాడలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ మాలల భవిష్యత్తు కోసం పునరాలోచించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణపై కుట్ర చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వాస్తవాలు తెలుసుకోకపో తే తీవ్రంగా నష్టపోతారని రత్నాకర్ హెచ్చరించారు. దళితులందరు వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పెరవలి మండలంలో బర్డ్ ఫ్లూ భయంతో వణికిపోతున్న ప్రజలు

– కానూరు, కానూరు అగ్రహారం గ్రామాలలో వేలాది కోళ్లు మృతి
– తూర్పుగోదావరి జిల్లాలో మరోసారి రెడ్ జోన్, సర్వే లెన్స్ జోన్‌లు ఏర్పాటు

పెరవలి,మేజర్న్యూస్ : పెరవలి మండలం కానూరు కానూరు అగ్రహారం గ్రామాల్లో ఉన్న కోళ్ల ఫారాలలో వైరస్ తో చనిపోతున్న కోళ్లకు బర్డ్ ఫ్లూగా నిర్ధారణ ఆయన సంగతి తెలిసి పెరవలి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు.. ఫిబ్రవరి 10వ తేదీ సోమవారం పెరవలి మండలం లోని కానూరు, కానూరు అగ్రహారం గ్రామలలో పౌల్ట్రీల్లో శాంపిల్స్ కు బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా పూణె ల్యాబ్ రిపోర్టర్లలో నిర్ధారణ కావడంతో పెరవలి మండలంలోని ప్రజలు ఒక్కసారిగాఉలిక్కిపడ్డారు.రాజమండ్రి కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ 95429 08025 నెంబర్‌తో ఏర్పాటు చేయటం జరిగిందని అధికారులు తెలియజేశారు.బర్డ్స్ ఎక్కడ చనిపోతున్న పశు సంవర్ధక శాఖఅధికారులకు సమాచారాన్ని అందించాలనీ అధికారులను హై అలెర్ట్ చేశారు.ప్రజలు కొన్ని రోజులు పాటు చికెన్ తినడం తగ్గించాలనీ జిల్లా కలెక్టర్ ప్రశాంతి హెచ్చరిక చేయడంతో మండల వ్యాప్తంగా అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు.ఇటీవల నిడదవోలు,తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు మృత్యువాత పడుతున్న సంగతితెలిసిందే. ఒక్కో పౌల్ట్రీ ఫాం లో రోజుకు 10 వేలకు పైగా మృతి చెందుతున్న కోళ్ళను చూసి యజమానులు దిక్కుతోచని పరిస్థితుల్లో జెసిబి ల సాయంతో గుంటలు తవ్వి వాటిలో చనిపోయిన కోళ్లను వేసి పాతి పెడుతున్నారు.కానూరు, కానూరు అగ్రహారం గ్రామాలలోని శాంపిల్స్‌కు ల్యాబ్ రిపోర్ట్ రావడంతో సంబంధిత శాఖలతో అత్యవసర సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి తక్షణ చర్యలు ప్రారంభించారు. పెరవలి మండలం కానూరు గ్రామ పరిధిలో ఒక కిలోమేటర్ రెడ్ జోన్ గాను, పది కిలోమీటర్లు సర్వేలెన్స్ జోన్‌గా విధింపు చేశారు.ఈ పరిధిలో 144,133 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.వైరస్ లక్షణాలు ఏ ఒక్కరిలో కనిపించిన వారికి యాంటీ వైరస్

మందులుఅందించేందుకు సిద్ధంగాఉన్నాయన్న కలెక్టర్.ఆయా పౌల్ట్రీ నుంచి ఒక కిలోమీటర్‌లోపు బర్డ్స్(కోళ్లు), క్రోడిగుడ్లను కాల్చి వేయాలన్న కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన పెరవలి వెటర్నరీ అధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర, తహసీల్దార్ డి అచ్యుతకుమారి వివిధ శాఖల అధికారులను సమన్వయపరచుకుని కానూరు కానూరు అగ్రహారం గ్రామాల్లో పరిస్థితినిస మీక్షిస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వాటిని కాల్చి వేసిన పౌల్ట్రీ యజమానులు.గడచిన ఐదు, ఆరు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏ యే ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా అయినసమాచారం తెలుసుకోవాలని రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. ఇంకా మిగిలిన ప్రాంతాల లో కోళ్ల శాంపిల్స్ కు సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్ లు రావాల్సి ఉంది అని పెరవలి పసుపు వైద్య శాఖ అధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర తెలియచేశారు.

అదనపు జిల్లా జడ్జిగా ఎమ్.శంకర్రావు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం 13వ అదనపు జిల్లా మరి యు సెషన్స్ జడ్జిగా ఎమ్. శంకర్రావు నియమితుల య్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎడిజె శంకర్రావు ని న్యాయవాదులు పరిచయం చేసుకున్నారు.

ఎడిజే మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ మధ్య సత్సంబంధాలు కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్, ఎడిషనల్ పి.పి.ఎం.వి.ఎస్.ఎస్.ప్రకాష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామతులసి,బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్, వెంకటరమణ,సాయిప్రసాద్ వాడ్రేవు, ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్. శర్మ, పలివెల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి, కె.ఎల్.ఆర్., మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె.సత్యవాణి, జూనియర్స్ ప్రతినిధి పిల్లా పృథ్వీ, వెలగల్ నరేంద్రకుమార్ రెడ్డి, చిప్పాడ, గోవిందా చార్యులు, దుర్గాదేవి తదితర సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

భవితకు ప్రత్యేక టీచింగ్, లెర్నింగ్ సామాగ్రి అందజేత

పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు భవిత ప్రత్యేక శిక్షణా కేంద్రంనకు పెద్దాపురం దేవీ సీఫుడ్స్ అధినేత పి.బ్రహ్మానందం జన్మదినం పురస్కరించుకుని రూ.25వేలు విలువ చేసే ప్రత్యేక టీచింగ్, లెర్నింగ్ మెటిరియల్ (బోధన సామాగ్రి) ను ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరి ఆధ్వర్యంలో భవిత కేంద్రంకు దేవీ సీఫుడ్స్ సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, భవిత సిబ్బంది, భవిత విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదా... ఫోన్ చేయండి- పెద్దాపురం పోలీస్‌లు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్.పి. జి.బిందుమాధవ్, పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు, పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో స్నేహపూర్వక పోలీసింగ్‌లో భాగంగా ఎస్‌హెచ్ఓ, సిఐ నెంబర్లతో కూడిన "ఇఫ్ ఎమర్జెన్సీ ప్లీజ్ కాంటాక్ట్ యువర్ ఎస్‌హెచ్ఓ" బ్యానర్‌ను ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ సెంటర్, దర్గాసెంటర్, గుర్రాల సెంటర్, మండలంలోని పలు సెంటర్లలో బ్యానర్లను ఏర్పాటు చేసినట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేయాలంటే ఎంతో మంది ఆలోచిస్తారని, ఈ తరుణంలో స్నేహపూర్వక పోలీసింగ్ పెంచే విధంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ దిశగా, ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎస్సై మౌనిక తెలిపారు.

ముగ్గురు కోడి పందెం రాయుళ్ళ అరెస్ట్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తూర్పుపాకలు గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నారన్న సమచారంతో పెద్దాపురం ఎస్సై వి.మౌనిక తన సిబ్బందితో కలసి దాడి చేసి రెండు కోళ్ళను, రూ.1120/-ల నగదును స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది రాజనాల శ్రీనివాసరావు, హెచ్.సి.మూర్తి, పవన్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తేవారినే ఎన్నుకోండి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సమస్యలపై గళమెత్తే వారినే శాసన మండలికి ఎన్నుకో వాలని పిడిఎఫ్ అభ్యర్థి డి.వి. రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ కోరారు. శాసనమండలి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విద్యార్థి యువజన సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు విజయాన్ని ఆకాంక్షిస్తు పెద్దాపురం పట్టణంలోన కరపత్రాలను సిఐటియు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, ఎస్.శ్రీనివాస్, ఎన్.సూరిబాబు, ఎన్.నరసిం హమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్య జ్ఞాన ఆరాధన

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉత్తరాది మఠ పరంపరలో వచ్చిన మహిమాన్వితులు శ్రీ సత్య జ్ఞాన తీర్థ స్వామీజీ 113 వ ఆరాధనా మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామీజీ పూర్వ శ్రమ మనవడు సుధా పండితులు కేన్నాల శ్రీనాథ ఆచార్ స్వీయ పర్యవేక్షణలో గురువుల ఆరాధన విశేషంగా జరిగింది. ముఖ్య అతిథిగా జయతీర్థ విద్యా పీఠ ప్రిన్సిపాల్ సుధా పండితులు సత్య ధ్యానాచార్ కట్టి(బెంగుళూర్) చే విశేష పంచామృతాభిషేకాలు పుష్పాలంకరణలు నిర్వహించబడింది. రాజమండ్రి ఉత్తరాది మఠ మేనేజర్ సుధా పండితులు విజయ సింహాచార్ ఆధ్వర్యంలో విశేష ఏర్పాట్లు భక్తులను పండితులను మంత్రముగ్ధులు చేసింది. అలంకార బ్రాహ్మణులుగా సుధా పండితులు ప్రవచన చక్రవర్తి భీమాచార్ (బెంగళూరు) సుధా పండుతులు శ్రీధర్ ఆచార్ (చెన్నై)విచ్చేయగా స్వామిజీ మూల బృందావనానికి సమర్పించిన నూతన వస్త్రాలతో శ్రీనాథ ఆచార్ సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య ధ్యానాచార్ కట్టి మాట్లాడుతూ గురువుల మూల బృందావనాలు కలిగి ఉండటం అదృష్టంగా ప్రస్తావిస్తూ నిత్య దర్శనముతో మరియు స్మరణతో వారి అనుగ్రహాన్ని తప్పక పొందగలమని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ సత్య దిశ తీర్థ స్వామీజీ, మరియు శ్రీ సత్య జ్ఞాన తీర్థ స్వామీజీల మూల బృందావనాలకు విశేష పూజలు నిర్వహించే కొనే భాగ్యం కలిగిందని అన్నారు.శ్రీ సత్య జ్ఞాన తీర్థ స్వామీజీ రజిత మృత్తిక బృందావనం తో ఘనంగా పల్లకి సేవ నిర్వహించగా సోమవారం ఉదయం గురువుల పాదుకలతో భక్తులందరూ కలిసి పాదుకా స్థానాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామీజీ వంశీకులైన శ్రీనాథ ఆచార్ భక్తులందరికీ గురువుల బల మంత్రాక్షతులను అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో న్యాపతి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి న్యాపతి విజయ్, డాక్టర్ వినయ్ కుమార్, కాకినాడ మధ్వ స భ కమిటీ ప్రతినిధి రాచూరి శేషగిరిరావు,, మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్, జమ్మి రామారావు, నాలా చెరువు కొండలరావు, బారు రమణారావు, అంగర లక్ష్మీనరసింహారావు, చట్టి హనుమంతరావు, పవన్, సారంగి ఆదిత్య, పురోహితులు కిరణ్ కుమార్ ఆచార్య, యాతగిరి ఆనందాచార్య (విశాఖపట్నం) తో పాటు అధిక సంఖ్యలో మధ్వ స్నృహస్తులు పాల్గొన్నారు. ఆరాధన సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఏర్పాట్లు పట్ల అందరూ ధన్యవాదాలు తెలుపుకుంటూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

క్లబ్ సభ్యులను ప్రోత్సహించేందుకు అవార్డులు

– లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పద్మతులసీ రాంబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ కాకినాడ రీజియన్ పరిధిలోగల 18 క్లబ్‌లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు పర్యవేక్షించి క్లబ్ సభ్యులను ప్రోత్సహించేందుకు అవార్డులు అందిస్తున్నట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పద్మతులసీ రాంబాబు పేర్కొన్నారు.

కాకినాడ సినిమారోడ్‌లో గల సూర్యకళా మందిరంలో స్నేహ పద్మం పేరిట లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రీజియన్ చైర్పర్సన్ ఎం.పద్మతులసీ రాంబాబు దంపతులకు హోస్ట్ క్లబ్ సభ్యులు వేదపండితులు, మేళతాళాలతో పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమానికి కాన్ఫిరెన్స్ కమిటి చైర్మన్ మేడిశెట్టి వెంకటరమణ స్వాగతం పలికారు. రీజియన్ చైర్పర్సన్ ఎం.పద్మతులసీ అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ ముఖ్యఅతిథిగాను, పాస్ట్ గవర్నర్ జి.ఎం.టి. కో-ఆర్డినేటర్ ముంజులూరి విశ్వేశ్వరరావు విశిష్ట అతిథిగాను, వైస్ గవర్నర్స్ వజ్రపు కోటేశ్వరరావు, చిట్నిడి శ్రీనివాస్ లు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. తొలుత అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. లయన్స్ క్లబ్ స్టార్స్ సభ్యులు మూర్తి సభ్యులు అంత జాతీయ గీతం పాడుతుండగా మార్చ్‌పాస్ట్ చేస్తూ జాతీయ పతాకాన్ని రీజియన్ చైర్పర్సన్ కు సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి, పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ రీజియన్ పరిధిలోని అన్ని క్లబ్ క్యాలెండర్ ఈవెంట్స్ నిర్వహిస్తు సమాజానికి చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.

రీజియన్ చైర్పర్సన్ పద్మతులసీ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా వారికి అవార్డులను ప్రదానం చేసి వారిని సేవా కార్యక్రమాలు చేసేవిధంగా ప్రోత్సహించేందుకు అవార్డులు అందించామన్నారు. ఈకార్యక్రమంలో డా. నమఃశివాయ, చిట్నిడి నాగమణి, రామసుబ్రహ్మణ్యం, రీజియన్ చైర్పర్సన్ వాణిశ్రీ, శ్రీనివాసరెడ్డి, పి.వి.రాజేశ్వరి, సలాది శ్రీనివాస్, నేరేళ్ళ జయశ్రీ, తలారీ రామచంద్ర రావు, శ్రీరామరాజు, గోపాలకృష్ణ, ఉమామహేశ్వరరావు, సూర్యనారాయణ రాజు, ఆదినారాయణరెడ్డి, శివనాగకృష్ణ, వీర్రాజు, శ్రీనివాసు, కటకం శ్రీనివాస్, డా. దామేర విజయలక్ష్మి, పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కానూరు పిహెచ్సి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

పెరవలి,మేజర్న్యూస్ : కానూరు పిహెచ్సి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న స్కూల్స్ లో మరియు కాలేజీలలో ఉన్న 1 వ సంవత్సరం వయసు నుండి 19సంవత్సరాల వయసు ఉన్న బాల, బాలికలకు రక్తహీనత రాకుండా ఉండుటకు ఆల్బండెజోలు మాత్రలు 98% శాతం పిల్లలకు మింగించటం జరిగింది.ఈరోజు స్కూల్ కి హాజరు కానీ విద్యార్థులకు మరల ఫిబ్రవరి 17 వ తేదీన నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కానూరు పి హెచ్ సి. వైద్యాధికారి డాక్టర్ కే. హేమరాజు, డాక్టర్ పి. తేజశ్రీ మరియు సి హెచ్ ఓ.కే. జయమణి, యమ్ పి హెచ్ ఈ ఓ. జి. సత్యేంద్ర కుమార్, యమ్ పి హెచ్ యస్. కే.వి.నాగేశ్వరావు, మరియు కానూరు 1 వైద్య సిబ్బంది, ఏయన్ యమ్ ప్రశాంతి, యమ్ యల్హెచ్పి లుధియారాణి, హెల్త్ అసిస్టెంట్ నారాయణరావు మరియు జెడ్పిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రామాంజనేయులు మరియు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి దుర్గేష్‌ను పటిక బెల్లంతో తులాభారం వేసిన కూటమి నాయకులు

– నల్లాకులవారిపాలెం శ్రీ భక్తాంజనేయ స్వామి ఉత్సవాలలో పటిక బెల్లం తులాభారాలు
– 3వ రోజు కార్యక్రమంలో భాగంగా లక్ష తమలపాకుల పూజ

పెరవలి,మేజర్న్యూస్ : నల్లాకులవారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఏకాహ మహోత్సవాలు ఫిబ్రవరి 8వ తేదీ శనివారం నుండి అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. 3 వ రోజు ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీ సోమవారం రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్వామి వారికి పటిక బెల్లం తులాభారంతో మొక్కు చెల్లించుకున్నారు.సంవత్సరానికి ఒకసారి జరిగే ఈ ఏకాహ మహోత్సవాలలో స్వామివారిని దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని భక్తులు నమ్మకం.తమ కోరికలు నెరవేరిన భక్తులు తులాభారాలు వేసి మొక్కులు తీర్చుకుంటారు అందులో భాగంగా తమ నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి దుర్గేష్ ను పటిక బెల్లంతో తులాభారం వేసి స్వామివారికి సమర్పించామని నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన కూటమి నాయకులు తెలియజేశారు.మూడవ రోజైన సోమవారం ఉదయం లక్ష తమలపాకుల పూజ జరిగింది దీనికి పెద్ద సంఖ్యలో పరిసర గ్రామాల నుండి మహిళలు హాజరయ్యారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలవకుండా ఉత్సవ కమిటీ వారు చక్కటి ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు.

పారిశుధ్య పనుల తనిఖీ

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ సోమవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా కరణంగారి సెంటర్, కమల్ వీర్ థియేటర్ పరిసర ప్రాంతాలు, స్టేడియం రోడ్డు, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశు ధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, ఇంటింటా చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తాటిపర్తిలో సిద్ధి వినాయకుని ఆలయం వద్ద ఏకాహం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తాటిపర్తి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ సిద్ధి వినాయకుని ఆలయం వద్ద 4వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు గోపు సూరిబాబు ఆధ్వర్యంలో ఏకాహం కార్యక్రమం సోమవారం ఉదయం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏకాహం కార్యక్రమం ఉదయం 6 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు నిర్విఘ్నంగా పలు భజన సంఘాల, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళా నాయకుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మంగళవారం ఉదయం 11 నుండి ఏకాహం పురస్కరించుకుని మహాన్నదానం నిర్వహించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామ భజన బృందం, శ్రీ కనకదుర్గా ఐశ్వర్యాంబికా మహిళా భజన బృందం నేతృత్వంలో భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

బాలబాలికలకు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం పురస్కరి ంచుకుని జిల్లా వైద్యాధి కారుల సూచనలు కాకినాడ డిప్యూటి డిఎం & హెచ్ఓ డాక్టర్ పి.సరిత ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్ పరిధిలో అన్ని పిహెచ్‌సిల ఆధ్వర్యంలో 1-19 సం.ల వయసు గల బాలబాలికలకు రక్తహీనతరాకుండా ఉండుటకు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం డిప్యూటీ డిఎం & హెచ్ఓ డా.సరిత జగ్గంపేట మండలంలోని పంపిణీ కార్యక్రమం పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.పెద్దాపురం పట్టణంలో పిపి యూనిట్ మెడికల్ అధికారిణి డా.ఎల్.అనూషరాయ్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో గల స్కూల్స్, కాలేజిలు, బస్టాండ్‌లు, అంగన్‌వాడీ సెంటర్లు నందు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 1-19 సం.ల వయసు గల బాలబాలికలకు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా.వంశీ, పలువురు వైద్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు నిషేధం - డి.ఎస్.పి సాయి ప్రశాంత్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలో ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సమావేశాలు, ధర్నా లు నిర్వహించడం నిషేధించినట్టు రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడం, దుకాణాలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించడం, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం, బస్సులు ఆపివేయడం వంటి అత్యవసర సర్వీసులు నిలిపి వేసి, ప్రజా జీవనానికి అంతరాయం కలిగించ వద్దన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై పోలీసులు చట్టరీత్యా చర్యలకు బాధ్యులు కాగలరని డిఎస్పీ సాయి ప్రశాంత్ హెచ్చరించారు. ప్రజలందరూ అర్థం చేసుకొని పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఎపిడి భాను ప్రకాష్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులను పారదర్శకతతో సిబ్బంది నిర్వహించాలని ఎపిడి భాను(ప్రకాష్ తెలిపారు. సోమవారం పెద్దాపురం మండలంలో మర్లావ, తూర్పుపాకలు గ్రామాలలో నిర్వహిస్తున్న కాలువ పనులు ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పనులును ఎపిడి ఎం.భానుప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిడి మస్తార్ రోల్‌ను పరిశీలించి ఉపాధి సిబ్బందికి పలు సూచనలు చేసి, ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెఇ వి.సతీష్ కుమార్, ఎపిఓ డి.సుధీర్, టిఎ బాపూజీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు ఉన్నారు.

హాకీ టోర్నమెంట్ నిర్వహణకు చురుకుగా ఏర్పాట్లు

కాకినాడ, మేజర్ న్యూస్ : 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ పురుషులు, మహిళల టోర్నమెంట్ ను కాకినాడ లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలోని ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ వేదికగా నిర్వహించేందుకు సన్నాహక ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకూ నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆతిధ్యం ఇస్తుండగా, కాకినాడ జిల్లా యంత్రాంగం ఇందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తోంది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, రీజనల్ స్పోర్ట్ బోర్డుల నుండి పురుష, మహిళల టీములు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. ఇందుకు సంబంధించి ఈ నెల 6వ తేదీ వరకూ ఎంట్రీలు స్వీకరించగా, 26 పురుషుల జట్లు, 7 మహిళల జట్లు ఎంట్రీలు పంపాయి. ఒక్కొక్క జట్టులో 18 మంది క్రీడాకారులు, ఒక కోచ్, ఒక మేనేజర్ లతో మొత్తం 20 మంది సభ్యులు ఈ పోటీలకు హజరు కానున్నారు. కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ తొలిసారి ఆతిధ్యం ఇస్తున్న ఈ జాతీయ టోర్నమెంట్ నిర్వహణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జాయింట్ కలెక్టర్ కన్వీనర్ గా, డిఆర్ఓ, సిపిఓలు సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీకి అనుబంధంగా టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన వివిధ ఏర్పాట్లను

చేపట్టేందుకు, లాజిస్టిక్స్, ట్రాన్స్పోర్ట్, రిసెప్షన్, రిజిస్ట్రేషన్, ఫుడ్, బస, వైద్యం, పారిశుద్ధ్యం తదితర అంశాల పర్యవేక్షణకు జిల్లా అధికారుల కూర్పుతో 14 ఉప కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ప్రారంభ, ముగింపు వేడుకలను ఉత్సవ, సాంస్కృతిక కమిటీలు నిర్వహిస్తాయి. టోర్నమెంట్‌లో జరిగే రోజువారీ పోటీలు, టీముల వివరాలు, విజేతల సమాచారాన్ని టెక్నికల్ కమిటీ, ప్రెస్ అండ్ మీడియా కమిటీలు మీడియాకు ఎప్పటికప్పుడు అందిస్తాయి. అలాగే టోర్నమెంట్ ఛీఫ్ కోఆర్డినేటర్ గా జిల్లా స్పోర్ట్స్ డవలెప్ మెంట్ ఆఫీసర్ బి..శ్రీనివాస కుమార్ వ్యవహరిస్తారు. టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సన్నాహక ఏర్పాట్లపై గత వారం రోజులుగా ఉప కమిటీలతో నిత్యం సమీక్షించి అవసరమైన సూచనలు ఆదేశాలు జారీ చేసారు. ప్రేక్షకుల గ్యాలరీలు, క్రీడాకారుల చేంజింగ్ రూమ్‌లు, లైటింగ్, సౌండ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్లే ఫీల్డ్ ప్రిపరేషన్, టీములకు బస, రవాణా, ఆహారం తదితర ఏర్పాట్లతో 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది.

ప్రతిష్టకు సిద్ధమవుతున్న కోటి లింగేశ్వరుడు

- కాతేరులో తయారవుతున్న కోటిలింగేశ్వరుడు తయారీ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న శివ కేశవుల ఆలయం వద్ద ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగనున్న శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవంలో కోటి పార్థివలింగాలు నిక్షిప్తమైన ప్రదేశంలో ప్రతిష్టించే కోటిలింగేశ్వరుడి విగ్రహం తయారీ కాతేరు లోని శిల్పి రామలింగాచార్యులు చేతుల మీదుగా తయారవుతున్న కోటిలింగేశ్వరుడు విగ్రహ తయారీని పరిశీలించిన జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ. జగ్గంపేట మండలం ఇర్రిపాక తరలించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

పగిలిన ఫిల్టర్ బెడ్ ప్రధాన పైపులైను

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించే ప్రధాన పైపులైనుకు ఉండూరు రోడ్ లోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భారీ పగుళ్ళు ఏర్పడ్డ పైపులైన్ పగిలిన సంఘటన ఇది దానితో రానున్న నాలుగు రోజుల్లో సామర్లకోట పట్టణ ప్రజలకు రక్షిత త్రాగునీటి సరఫరాకి ఇబ్బంది కలిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిల్టర్ బెడ్ నుండి నేరుగా పట్టణానికి సరఫరా అయ్యే ప్రధాన పైపులైను అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సోమవారం సాయంత్రం ఒక్కసారిగా పగిలిపోయింది. దానితో దాని మరమ్మతు పనులకు మున్సిపల్ డిఈ శశిధర్, ఏఇ రమేష్ లు యుద్ధ ప్రాతిపదికన రిపేరు పనులకు పూనుకున్నారు. అయినప్పటికీ రిపేరు పనులు చేపట్టి, పగిలిన పైపు మార్పు చేసే క్రమంలో పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు సుమారు నాలుగు రోజులు సమయం పట్టవచ్చునని అధికారుల అంచనా వేస్తున్నారు. ఈ రిపేరు పనులు ముగిసే వరకు పట్టణ ప్రజలకు కుళాయిల ద్వారా బోరు నీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇబ్బందుల కారణంగా త్రాగునీటి కోసం పట్టణ ప్రజలు ప్రత్యమ్నాయాన్ని వెతుక్కోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా భారీ ర్యాలీ

చింతూరు, మేజర్ న్యూస్ : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 16 వ తేదీ నుండి ఫిబ్రవరి15 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా చింతూరులో సోమవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రంపేటలోని ఎంవిఐ కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టాటా మ్యాజిక్ లు, ఆటోల ఓనర్ లు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని, నిర్దేశించిన స్పీడ్‌లోనే వాహనాలు నడపాలని కోరారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని నడిపితే అలా భారీ జరిమానాలు అధికారులు విధిస్తారని అన్నారు. పరిమితి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించే అలవాటు మానుకోవాలని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని అన్నారు. లారీలలో ఓవర్ లోడ్ వేయరాదని, జరిమానాలు వేయించుకోకుండా పరిమితిలోనే లోడు ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు, లారీ ఓనర్స్ అసోసియేషన్, సభ్యులు, మ్యాజిక్ ఓనర్లు, ఆటో ఓనర్లు, కాలేజీ విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

దళితుల అణచివేతపై డిహెచ్‌పిఎస్ సమరం పోరు

- దళిత హక్కుల పోరాట సమితి కరపత్రం ఆవిష్కరణ
- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సాకా రామకృష్ణ

పిఠాపురం, మేజర్ న్యూస్ : దళితుల అభివృద్ధి, అణిచివేత పై దళిత హక్కుల పోరాట సమితి సమరపోరు సాగిస్తుందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సాకా రామకృష్ణ అన్నారు. భవిష్యత్ కార్యాచరణ పై స్థానిక ఇందిరా నగర్ లో కరపత్రం ఆవిష్కరించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా... పాలకులు ఎవరైనా దళితుల సంక్షేమం అడ్డుపడుతూ అభివృద్ధి చెందకుండా అణచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాల వారికి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసి ఎస్సీ, ఎస్టీలకు మినహాయించారని, 28 సంక్షేమ పథకాలు గత ప్రభుత్వం ఎత్తివేసిందని, కూటమి ప్రభుత్వం ఆ పథకాలను పునరుద్ధరిస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని ఇప్పుడు ఆ 28 సంక్షేమ పథకాల విషయంలో మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ఇటీవల కాలంలో... ఇందిరానగర్, రథాలపేట, అగ్రహారం కాలనీలో గంజాయి విపరీతంగా ఉందంటూ దళితులను అవమానిస్తూ మాట్లాడి నేటికీ నెలరోజులు గడుస్తున్నా... ఇప్పటికీ దళితులకు క్షమాపణలు చెప్పలేదన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో దళితులు మానసికంగా కుమిలిపోతున్నారని, పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే కరపత్రాల ద్వారానే కాకుండా దీక్షలు కూడా చేపడతామని పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నిర్వర్యం కాకుండా పగడ్బందిగా అమలు చేయాలని కార్పొరేషన్ నిధులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ భాస్కర్, సీకోలు రాజు, రాంబాబు, రమణ, సత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

పగిలిన ఫిల్టర్ బెడ్ ప్రధాన పైపులైను

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించే ప్రధాన పైపులైనుకు ఉండూరు రోడ్ లోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భారీ పగుళ్ళు ఏర్పడ్డ పైపులైన్ పగిలిన సంఘటన ఇది దానితో రానున్న నాలుగు రోజుల్లో సామర్లకోట పట్టణ ప్రజలకు రక్షిత త్రాగునీటి సరఫరాకి ఇబ్బంది కలిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిల్టర్ బెడ్ నుండి నేరుగా పట్టణానికి సరఫరా అయ్యే ప్రధాన పైపులైను అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సోమవారం సాయంత్రం ఒక్కసారిగా పగిలిపోయింది. దానితో దాని మరమ్మతు పనులకు మున్సిపల్ డిఈ శశిధర్, ఏఇ రమేష్ లు యుద్ధ ప్రాతిపదికన రిపేరు పనులకు పూనుకున్నారు. అయినప్పటికీ రిపేరు పనులు చేపట్టి, పగిలిన పైపు మార్పు చేసే క్రమంలో పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు సుమారు నాలుగు రోజులు సమయం పట్టవచ్చునని అధికారుల అంచనా వేస్తున్నారు. ఈ రిపేరు పనులు ముగిసే వరకు పట్టణ ప్రజలకు కుళాయిల ద్వారా బోరు నీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇబ్బందుల కారణంగా త్రాగునీటి కోసం పట్టణ ప్రజలు ప్రత్యమ్నాయాన్ని వెతుక్కోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మానవుడు కష్ట, సుఖాలను సమభావంతో స్వీకరించాలి

- విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా

పిఠాపురం, మేజర్ న్యూస్ : కష్ట, సుఖాలను మానవుడు సమ భావంతో స్వీకరించాలని, అలా చేసినపుడే అతడు జ్ఞానిగా రూపాం తరం చెందుతాడని పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 97 వ వార్షిక జ్ఞాన మహాసభల్లో భాగంగా రెండవరోజు సోమవారం పిఠాపురం నూతన ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన సభలో... ఆలీషా భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు.పీఠం రూపొందించిన వివిధ కరపత్రాలను, మరియు ఆధ్యాత్మిక గ్రంధాలను అతిధుల సమక్షంలో సభలో ఆవిష్క రించారు. ముఖ్య అతిధి నిష్కామ ఫౌండేషన్ నిర్వాహకురాలు అరుణ... "వైరాగ్యం" అనే అంశం గురించి సభలో ప్రసంగించారు. నిత్యము, అనిత్యములపై అవగాహన పెంచుకోవడమే వైరాగ్యమని, ధనం, బంధం, కీర్తి ఈ మూడింటి పరిధులను అర్ధం చేసుకుని, మనిషి తన జీవన పయనాన్ని కొనసాగించాలని వెల్లడించారు. పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎవివి. సత్యనారాయణ మాట్లాడు తూ... ఆనందం యొక్క రహస్యాలను సభికులకు తెలియజేసారు. పీఠం ఎన్.ఆర్.ఐ. సభ్యులు పేరూరి విజయరామ సుబ్బారావు కృత్రిమ మేధస్సు, ఆధ్యాత్మికత అనే అంశం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సోదరులు, పంచాంగ కర్త బాణాల దుర్గాప్రసాదా చార్యులు ఉమర్ ఆలీషాను గజమాలతో ఘనంగా సత్కరించారు. భవానీ పీఠం పీఠాధిపతి శివరామ కృష్ణ, షేక్ మహమ్మద్ ఇక్బాల్, డి.పద్మావతి, ఉమర్ ఆలీషా సాహితీ సమితి సభ్యుడు టి. సాయి వెంకన్న బాబు, ఎ.రాధాకృష్ణ, జి. రమణ, మదర్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షుడు పిల్లి తిరుపతి రావు, కార్పొరేట్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ కాసుబాబు, కొండేపూడి శంకరరావు, యెగ్గిన నాగబాబు తదితరులు పీఠాధిపతిని దర్శించుకుని సభలో ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ సెంట్రల్ కమిటీ సభ్యులు పింగళి ఆనంద్ కుమార్, ఎన్ టివి వర్మ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో నూతనంగా ది సామర్లకోట బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ప్రారంభం

సామర్లకోట, మేజర్ న్యూస్ : క్రైస్తవులందరూ ఐకమత్యంతో ఉండడం ద్వారానే తమ హక్కులను సాధించుకోగలరని సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ పేర్కొన్నారు. సోమవారం సామర్లకోట బ్రౌన్ పేట సెంటర్‌లో వున్న సత్య సువార్త బాప్టిస్ట్ సంఘం నందు సామర్లకోట పరిసర ప్రాంతాల్లోని బాప్టిస్ట్ సంఘ కాపర్లు మరియు నాయకులు ఆధ్వర్యంలో ది సామర్లకోట బాప్టిస్ట్ ఫీల్ కౌన్సిల్ నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్య సువార్త బాప్టిస్ట్ సంఘ కాపరి డాక్టర్ ఈ సత్య సువార్త రాజు దైవ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సువార్త రాజు మాట్లాడుతూ బాప్టిస్ట్ చర్చి ల్లో కొన్ని విభేదాలు కారణంగా కొంతమంది గత కొన్ని సంవత్సరాల నుండి ఫీల్డ్ కౌన్సిల్ నుంచి కొన్ని సంఘాలు సంఘ కాపర్లు బయటికి రావడం జరిగిందని తెలిపారు వారితో నూతనంగా రెండవ బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు రానున్న రోజుల్లో రెండవ ది సామర్లకోట బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సామర్లకోట పరిసర ప్రాంతాల్లోని సుమారు 16 సంఘములకు చెందిన సంఘ కాపరులు, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు బుద్ధిరెడ్డి సుబ్బారావు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం, మేజర్న్యూస్ : రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామం జనిపిరెడ్డివారిపాలెంలో సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా సేవకుడు బుద్ధిరెడ్డి సుబ్బారావు విగ్రహ ఆవిష్కరణలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు.

విప్రో లిమిటెడ్ కంపెనీ మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు విప్రో లిమిటెడ్ కంపెనీ మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు జరిగింది. జెఎన్‌టియుకె నుండి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావులు విచ్చేయగా విప్రో లిమిటెడ్ కంపెనీ నుండి ఎన్‌జిఏ స్కిల్లింగ్ గ్రూప్ హెడ్ తిరునావుక్కరసు పళనియప్పన్, ఎఫ్ఎస్‌సి-సిఐఎస్ గ్రూప్ జనరల్ మేనేజర్ మరియు పూర్వ విద్యార్థి కె.వీర్రాజులు పాల్గొన్నారు. కార్యక్రమానికి యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్‌టియుకె క్యాంపస్‌లో విప్రో కంపెనీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సిఓఈ) స్థాపనకు ఈ ఎంఓయు దోహదపడుతుందన్నారు. సిఓఈలో శిక్షణ పొందిన విద్యార్థులకు మెరుగైన వేతనంతో విప్రో సంస్థ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. అదేవిధంగా యూనివర్శిటీ అధ్యాపకులకు పరిశ్రమ సంబంధిత పాఠ్యాంశాలపై ఎఫ్‌డిపి నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా అధ్యాపకులు తమ విద్యార్థులకు వినూత్న అంశాలపై అవగాహన కలిగించవచ్చునన్నారు. పరిశ్రమలకు అనుగుణంగా నిర్దిష్టమైన శిక్షణను అందించడం, క్లిష్టమైన అంశాలపై విద్యార్థులు నైపుణ్యం సాధించడం, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం జరుగుతుందన్నారు.విప్రో లిమిటెడ్ కంపెనీ ఎన్‌జిఏ స్కిల్లింగ్ గ్రూప్ హెడ్ తిరునావుక్కరసు పళనియప్పన్ మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీతో కలిసి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సిఓఈ)ను స్థాపించనుండడం ఆనందంగా ఉందన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ద్వారా విద్యార్థులకు 60రోజుల పాటు ప్రాజెక్ట్ రెడీనెస్ ప్రోగ్రామ్ (పిఆర్‌బి)ను అందించడంతో పాటు పెయిడ్ ఇంటర్న్‌షిప్, పోస్ట్ ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందజేస్తామన్నారు. అకడమిక్ లెర్నింగ్‌తో ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను ఏకీకృతం చేయడం ద్వారా విద్య మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరం తగ్గుతుందన్నారు.అనంతరం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, విప్రో లిమిటెడ్ కంపెనీ ఎన్‌జిఏ స్కిల్లింగ్ గ్రూప్ హెడ్ తిరునావుక్కరసు పళనియప్పన్‌లు ఎంఓయుపై సంతకాలు చేసి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మరియు అధికారుల సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.బి.బాలకృష్ణ, ప్రొ.ఏఎం.ప్రసాద్, ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ప్రొ.ఏఎస్ఎన్.చక్రవర్తి, ప్రొ.కె.పద్మప్రియ, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.స్వరూపారాణి, విభాగాధిపతులు ప్రొ.ఎన్.రామకృష్ణయ్య, డా.బి.లీలాకుమారి, డా.డి.లింగరాజు, డా. టి.లక్ష్మణ్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘాల బంద్‌కు 'వైకాపా' మద్దతు

రంపచోడవరం, మేజర్ న్యూస్ :ఈనెల 11, 12 తేదీల్లో జరిగే ఆదివాసీ సంఘాల మన్యం బంద్‌కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని రంపచోడవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి సోమవారం తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఆదివాసీ హక్కులు సవరించాలని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించడం అన్యాయమని ఎంపీపీ పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా 11,12 తేదీలలో జరిగే అల్లూరి సీతారామరాజు జిల్లా బంద్ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, భౌగోళిక సరిహద్దులు భిన్నంగా ఉంటాయని, ఆదివాసులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ శాసనసభ స్పీకర్ 1/70 చట్టం సవరించాలని సూచించడం అన్యాయమని ఆమె అన్నారు. బంద్‌కు మద్దతుగా రంపచోడవరం మండలం పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

12న ఏపీ రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నాం -ఆదివాసి సంక్షేమ పరిషత్



ఎటపాక, మేజర్ న్యూస్ : చింతకాయల అయ్యనపాత్రుడు చేసిన వ్యాఖ్యలు పట్ల 1/70 చట్టానికి ప్రమాదం పొంచి ఉందని, చట్ట సవరణ చేసి ఏజెన్సీలో సంపద మొత్తం దోసుకోవడానికి అని, ఇప్పటికే ఆదివాసీల భూములు సగం వలస గిరిజనేతరులు ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ, ఆర్థికంగా బలపడి 1/70 చట్టాని తూట్లు పొడుస్తున్నారని, ఇప్పటికే ప్రమాదంలో వున్నప్పటికీ చట్ట సవరణ వ్యాఖ్యలు చేసిన అయ్యన పాత్రుడు బేషరతుగా ఆదివాసులకు క్షమాపణ చెప్పాలి అని, అదేవిధంగా తన పదవీకి రాజినామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీల కనుసన్నలలో వున్న ఆదివాసి పెద్దలు, నాయకులు, మేధావులు, ఎమ్మెల్యే, ఎంపీలు పార్టీలు వదిలి ఆదివాసీ పార్టీ స్థాపించి, ఆదివాసి హక్కులు, చట్టాలపై పోరాటం చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు అన్నారు.×××

మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అనుబంధ విభాగాల అధ్యక్షులు

- అనుబంధ విభాగాలతో పార్టీ బలోపేతం

ఆలమూరు, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాఎఎ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్ ఆదేశాల మేరకు అలాగే కొత్తపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి నియమించిన జిల్లా మరియు కొత్తపేట నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆయన స్వగృహం నందు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్